మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

పత్తిని ఆరబెట్టి తీసుకురావాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, అక్టోబర్ 22 : రైతులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి కొనుగోలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 8శాతం తేమ మించకుండా నాణ్యతతో పత్తిని రైతులు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521లకు పత్తిని కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు వీలుగా వాట్సాప్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు 8897281111గల నంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అని సందేశం పంపడంతోపాటు తమ ఆధార్‌కార్డు నమోదు చేస్తే కావాల్సిన సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లను చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం

రామప్పలో యోగాసనాలు వేస్తున్న వలంటీర్స్

వెంకటాపూర్, అక్టోబర్ 22 : మానసికోల్లాసానికి యోగా దోహదపడుతుందని ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. రామప్పలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాం 8వ రోజు కొనసాగింది. వలంటీర్స్, యువ టూరిజం క్లబ్ సభ్యులకు మంగళవారం ఉదయం రామప్పలో యోగా గురువు రాంబాబు ఆధ్వర్యంలో గంటపాటు యోగా క్లాసులు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ శిక్షణ అనంతరం కూడా యోగా చేయడం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండవచ్చని అన్నారు. శిక్షణలో భాగంగా కాకతీయుల రాజధాని వరంగల్‌కోట, భద్రకాళి దేవస్థానం, వేయి స్తంభాల దేవాలయాలను సందర్శించారు. కాకతీయుల కళావైభవాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురావస్తుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి అప్పగింత

ఏటూరునాగారం, అక్టోబర్ 22 : పిల్లల అభిరుచులు తెలుసుకుని వారిపై తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని స్థానిక ఎస్సై తాజుద్దీన్ కోరారు. వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన జజ్జరి సుమలత-ఆనంద్‌ల కుమారుడు ముఖేశ్‌ను మండల కేంద్రంలోని క్రీడా పాఠశాలలో 21వ తేదీన చేర్పించి ఇంటికి వెళ్లారు. కాగా, చదువుపై ఇష్టంలేని ముఖేశ్ ఉదయం అల్పాహారం తీసుకుని పాఠశాల నుంచి పారిపోయాడు. కానిస్టేబుల్ హరికృష్ణకు జాతీయ రహదారిపై కన్పించడంతో పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చాడు. కాగా, బాలుడిని వారి బంధువు చింత హరికృష్ణకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అజయ్‌ను ఎస్సై అభినందించారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT BHUPALPALLI

I.A.N□286/2024
In
O.S.No.127/2018

Between:
Burra Ramaswamy ...Petitioner/Plaintiff
And
Burra Rajaiah & Others ...Respondents/Defendants
To Sri
R-21. Neerukonda Kumari, S/o Subba Rao, aged 52 years, Occ: Private Teacher, R/o H.No.7-92, Madeena Nagar, Bhupalpalli.
R-22. Karnam Niranjan Babu, S/o Koteshwar Rao, aged 64 years, Occ: Business, R/o H.No.NC 60, Manjoor Nagar, Bhupalpalli.
R-23. Adepu Ravinder, S/o Gattaiah, aged 44 years, Occ: Business, R/o H.No.7-129, 7-103, Jawaharnagar Colony, Bhupalpalli
R-24. Kochana Sadanandam, S/o Rajaiah, aged 62 years, Occ: Business, R/o H.No.7-302, Jawaharnagar, Bhupalpalli.
R 29. Vennam Suresh, S/o Janardhan, aged 50 years, Occ: Business, R/o Bhupalpalli, District Jayashankar Bhupalpalli.
R-31. Gatla Vinaya Kumar, S/o Yadaiah, aged 60 years, Occ: Singareni Employee, R/o M.D.Qüarters, Bhupalpalli.
R-34. Principal, Telangana Minority Boys Residential High School, Bhupalpalli.

NOTICE

You the above named Respondents are required by the above named court to appear in person or through an agent duly authorised in the above case on 27-11-2024 at 10.30 a.m., The aforesaid court ordered, substituted service on you by publication in the news paper 'Namasthe Telangana' (District edition) since you have been evading service of notices on you through court. Your failure to appear in the court on 27-11-2024 at 10.30 a.m., You will be set exparte and proceed with the case in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- **P. RAMGOPAL RAO** Advocate,
H.No.2-5-358, Nakkalagutta, Hanumakonda.

డీఈవో తనిఖీ

గణపురం, అక్టోబర్ 22: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సమ్మెటివ్ అసెస్మెంట్-1పరీక్షలను మంగళవారం డీఈవో ముద్దమల్ల రాజేందర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై హెచ్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఏఎంవో లక్ష్మణ్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజ్‌గోపాల్, ఎంఈవో ఉప్పలయ్య ఉన్నారు.

డీపీవో పర్యటన

మహదేవపూర్, అక్టోబర్ 22 : మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి వీ నారాయణ, జిల్లా గ్రంథాలయ అధికారి టీ సునీత పర్యటించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. అనంతరం అంబట్‌పల్లిలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీవో ప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ ఈ సాయిలు, ఏఈ రవీందర్, జీపీ కార్యదర్శులు కల్పన, మహేశ్ ఉన్నారు.

ఆర్థిక సాయం

మహాముత్తారం, అక్టోబర్ 22 : రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇద్దరు యువకులకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని స్తంభంపల్లి (పీపీ) గ్రామానికి చెందిన అన్నదమ్ములు సుడిది రంజిత్, సుడిది ప్రవీణ్ బర్రెలు కాస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల బైక్‌పై వేరే గ్రామానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆపరేషన్‌కు పెద్దమొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో ఆ నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **GOPALAPU VENKATESHWAR RAO** (New Name), previously called **GOPALAPU VENKATESHWARLU** (Old Name), and R/o H.No. 1-84, Gunturpally, Sangem Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలి
- అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగురూరల్, అక్టోబర్ 22 : ములుగు జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తూ చిన్న జిల్లాను చింతలేని జిల్లాగా తీర్చిదిద్దాలని, వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావులతో కలిసి మంత్రి ములుగు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధశాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించిన అనంతరం అంచనాలను తయారు చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి పనితనాన్ని మెరుగుపర్చుకోవాలని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజల సమస్యలు తెలుసుకుంటామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పంట పొలాలకు వెళ్లే రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు ఉపయోగించుకుని, గ్రామాల్లో ఈ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని ఆదేశించారు. రానున్న మినీ మేడారం జాతరకు మేడారం గ్రామంలో భక్తులకు ఉపయోగపడేలా శాశ్వత పనులను చేపట్టాలన్నారు. ప్రతి శాఖ అధికారి కింది స్థాయి సిబ్బందితో నిత్యం సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యా, వైద్యం, సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తుందని వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలువాలనే సంకల్పంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి ఈ పథకం కింద చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కరిస్తే అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని సూచించారు. అనంతరం మంత్రి జిల్లాలోని 52మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద రూ.లక్ష116ల చొప్పున చెక్కులను అందజేశారు. సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ విజయ్‌భాస్కర్, నేషనల్ హైవే, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ట్రైబల్‌వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ, ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రవిచందర్ ప్రమాణస్వీకారం

ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బానోత్ రవిచందర్‌ను మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. రవిచందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడల చైర్మన్ శివారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మల్కరమేశ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, వంగ రవియాదవ్, చింతనిప్పుల భిక్షపతి, ఓంప్రకాశ్, ఒజ్జల కుమారస్వామి పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకే గ్రోత్ మేళా

భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

చిట్యాల, అక్టోబర్ 22 : చిన్నారుల ఆరోగ్య సంరక్షణకే గ్రోత్ మేళా నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని నైన్‌పాక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన గ్రోత్ మేళాకు ఆమె హాజరయ్యారు. ఐదేండ్ల లోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లలు వయసుకు తగిన ఎత్తు, బరువు గుర్తించి తల్లులకు వివరించి చెప్పినట్లు తెలిపారు. ప్రాథమిక పూర్వ విద్యను మెరుగుపరచాలని టీచర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ రాగల్ల మౌనిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద, టీచర్లు సుభద్ర, సుజాత, కరుణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు విద్యార్థి ఎంపిక

గణపురం అక్టోబర్ 22: ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎండీ షారూక్ ఎంపికైనట్లు హెచ్ఎం సతీశ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 20న హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగంలో షారూఖ్ ప్రతిభ కనబర్చి 28న పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు షారూఖ్‌ను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, కుమారస్వామి, పీఈటీ సరిత, శకీరా బేగం, రాంబాబు, రమేశ్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం పాల్గొన్నారు.

దళిత బంధు ఇస్తారో లేదో తేల్చి చెప్పాలి

మంగపేట, అక్టోబర్ 22 : ఆర్థికంగా స్థిరత్వం లేని దళిత జాతిని అభివృద్ధి పరిచేందుకు గత ప్రభుత్వం మంజూరు చేసిన రెండో విడుత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేస్తారో లేదో తేల్చి చెప్పాలన్నారు. మంజూరైన నిధులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 22: ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏ లను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో మంగళవారం నిరసన తెలిపారు. ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ధర్మగ్రహ దీక్ష పోస్టర్‌ను తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ములుకల్ల తిరుపతి, పత్తి వెంకటరామిరెడ్డి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ, పెండింగ్ డీఏలను ప్రకటిస్తామని, పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తపస్ మండల, జిల్లా నాయకులు బాపురెడ్డి, భాస్కర్, అరవింద, శ్రీనివాస్, రమేశ్, రఘుపతి, రమణారెడ్డి, విజయ్‌కుమార్, నవీన్, దిలీప్, శ్రీధర్, స్వరూప, స్వామి, మనోహర్, మమత, సాగర్, గిరిధర్, కరుణాకర్, లక్ష్మయ్య, మధు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ ఆర్థిక సాయం

టేకుమట్ల, అక్టోబర్ 22 : మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన అల్లకొండ రాజయ్య అనారోగ్యంతో మృతి చెందిగా మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఇచ్చంతుల రాజ్‌కుమార్ తండ్రి మల్లయ్య మృతి చెందగా పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, నాయకులు అది రఘు, నేరెళ్ల శ్రీనివాస్, మారం లింగారెడ్డి, అచ్చె లచ్చయ్య, కుమారస్వామి, లడె నవీన్, మంచాల మల్లయ్య, శ్రీనివాస్, అల్లకొండ వీరయ్య, లద్దునూరి బాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడి ఆర్థిక చేయూత

వెల్లంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు పొల్లెటి రాములు, గీస హరీశ్ మృతి చెందగా మంగళవారం బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ వారి కుటుంబాలను పరామర్శించి చెరో రూ.3వేల చొప్పున అందజేశారు. ఆయన వెంట మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, మండల అధ్యక్షుడు కొంండ్ర ఓదెలు, గంపల రాజవీరు, కొంండ్ర రవీందర్ ఉన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం సరికాదు

బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కిరణ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్, కిరణ్

కాటారం, అక్టోబర్ 22 : ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ కేసులు పెడుతున్నదని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం స్థానిక పీహెచ్‌సీకి మండుల కోసం ఎర్రగుంటపల్లికి చెందిన సంతోష్ వెళ్లి సిబ్బందికి సమస్య చెప్పి మందులు ఇవ్వాలని అడిగాడన్నారు. దీంతో మందులు లేవని పీహెచ్‌సీ సిబ్బంది దురుసుగా మాట్లాడడంతో స్నేహితుడైన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్‌కు సంతోష్ సమాచారం ఇచ్చాడని తెలిపారు. కిరణ్ పీహెచ్‌సీకి వెళ్లి డాక్టర్ ఎందుకు అందుబాటులో లేరని, మందులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ క్రమంలో డాక్టర్ మౌనిక, సిబ్బంది వారితో దురుసుగా ప్రవర్తించారన్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలపై ప్రశ్నించినందుకు నలుగురిపై కేసులు పెట్టారన్నారు. మంథని నియోజకవర్గం లో మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసులు పెడుతున్నారన్నారు. బెదిరింపులు, కేసులకు భయపడేది లేదని ప్రజలపక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుదన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీహెచ్‌సీ డాక్టర్ మౌనికపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఊర వెంకటేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, ఎస్టీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీశ్, నాయకులు జక్కు శ్రావణ్, గాలి సదువలి, వంగ లరాజేంద్రాచారి, కొండగొర్ల వెంకటస్వామి, జాడి శ్రీశైలం, మేడిపల్లి దుర్గారావు, రామిళ్ల రాజబాపు, మానెం రాజబాపు పాల్గొన్నారు.

'రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి'

కృష్ణకాలనీ, అక్టోబర్ 22 : రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి పెరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల వయసు 35 నుంచి 40ఏండ్ల వరకు పెంచారని, ఇప్పటి వరకు ఎలాంటి సర్క్యులర్ ఇవ్వలేదన్నారు. సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగడంలేదన్నారు. కార్మికుల సొంతింటి కలనెరవేర్చేలా, కొత్త మైన్స్ రావడం కోసం ప్రయత్నం జరుగుతున్నదన్నారు. ఈ నెల 24న దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. సింగరేణిలో అవినీతిని నిర్మూలించి, నూతన బావులను ఏర్పాటు చేసేలా ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్‌ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా పాల్గొన్నారు.

'హామీలు అమలు చేయకుండా విమర్శలు సిగ్గుచేటు'

టేకుమట్ల, అక్టోబర్ 22 : ఇచ్చిన హామీలను అమలు చేయడం అమలు చేయకుండా రైతుల పక్షాణ పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఊరుకునే ప్రసక్తేలేదన్నారు. ప్రజా నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ప్రజా క్షేత్రంలో తరిమికొడుతామని హెచ్చరించారు.

సమావేశంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఐలయ్య, కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణాగౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు బొడ్డు సదానందం, పీఏసీఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, మాజీ ప్రజా ప్రతినిధులు ఆధి రఘు, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, లింగారెడ్డి, మహేశ్, చంద్రయ్య, శ్రీను, ఉమేందర్, శివ, లక్ష్మణ్, సునీల్, శంకర్, స్వామి, అక్రం, రాకేశ్, ఒదెలు, రమేశ్, తిరుపతి, ప్రభాకర్, పోశాలు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ల ఆవిష్కరణ

ములుగురూరల్/చిట్యాల/ మహాముత్తారం/గణపురం, అక్టోబర్ 22 : జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చెకుముకి వాల్ పోస్టర్లను మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, డీఎస్పీ సంపత్‌రావు, మహాముత్తారం తహసీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో ఉప్పలయ్య వేర్వేరుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, భావితరాల శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు చెకుముకి సైన్స్ సంబురాలను జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి, డిసెంబర్ 14, 15,16 తేదీల్లో మూడు రోజులపాటు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు అర్హులని చెప్పారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల కన్వీనర్లు సుదాం సాంబమూర్తి, హట్కర్ దేవ్‌సింగ్, చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సైలు శ్రావణ్ కుమార్, ఎండీ షాఖాన్, మహేష్, రాజశేఖర్, మహాముత్తారం డిప్యూటీ తహసీల్దార్ సందీప్, హెచ్ఎం లావుడ్యా ప్రకాశ్, ఆర్ఐ బానోత్ భాస్కర్, ఉపాధ్యాయులు జాటోత్ రామ్‌సింగ్, జయ మధుకర్‌రావు, సదయ్య, శ్రీనివాస్, ములుగు జేవీవీ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జనగామ బాబురావు, జిల్లా సభ్యులు శ్రీరంగం, ట్రస్మా అధ్యక్షుడు వీరమల్లు పాల్గొన్నారు.

విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యం సాధించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 22 : విద్యార్థులు ఏకాగ్రతతో వృత్తి విద్యలో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక శిక్షణ కేంద్రం వర్క్‌షాప్ నిర్మాణ పనులు, ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు. కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణ విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎ